# కాలవాహిని

**వి. యస్. అవధాని**

వేళా విశేషం...

చిన్న కోడలు ఇంట్లో కాలు పెట్టినరోజు మంచిదంటే మంచిదన్నారు. ఈ శుభం చిన్నకోడలు రాజమ్మ మూడు నిద్రలకు వచ్చిన నాడే కనిపించింది.

"చిన్న కొడుకు ఉద్యోగం ఖాయమయింది. జీతం ఎక్కువ చేశారు. ఆ అదృష్టం అంతటితో ఆగిపోలేదు. చిన్నకోడలు రజస్వలయి సంసార జీవితంలోకి అడుగు పెట్టడానికి సిద్ధమవుతున్న రోజులలో చిన్న కొడుక్కు ఇంకా పెద్ద ఉద్యోగం వచ్చింది.

వీటివల్ల గుమాస్తా రామయ్యగారికి కలిగిన ఇంకా కలుగుతున్న ఆనందం వర్ణనాతీతం. కాని, చిన్నకొడుకు శర్మకు మాత్రం వీటివల్ల ఆనందం కలగటంలేదు. బియ్యే పాసవగానే అన్న సహాయంతో ఉద్యోగం సంపాదించాడు. ఆ వుద్యోగంలోనే క్రమంగా పైకి వస్తున్నాడు. జీతంలో తన ఖర్చులకు కావలసినది ఉంచుకొని మిగతా డబ్బంతా తండ్రికి ఇస్తున్నాడు. ఇచ్చి ఋణం తీర్చుకొంటున్నాననుకొన్నాడు. గుమాస్తా రామయ్యగారు పెద్ద కుటుంబీకుడు. ఆస్తి చాలాతక్కువ. సంపాదన చాలక చేసిన అప్పులు నాగుపాములై వేధిస్తున్నాయాయనను. కొడుకులు సహాయపడాలని ఆశిస్తాడు. కేవలం వాళ్ళు తనకు సంపాదించిపెట్టాలనే దృష్టితోనే కాకపోయినా పిల్లల చదువుసంధ్యల విషయంలో కొంచెం ఓపిగ్గా ఖర్చుచేస్తే ఒక నాటికి కాకపోతే మరొకనాటికయినా తనబాధలు తగ్గగలవని ఆశ ఆయనకు.

ఆ ఆశతోనే పెద్దకొడుకుకు ఎఫ్. ఏ. దాకా చెప్పించాడు. ఇక ఆ తరువాత పెద్ద కొడుకు శాస్త్రి రాజకీయాలలోకి దిగి స్వతంత్రుడైనాడు. ఇంటిపట్టున ఉండడమే మానివేశాడు. ఎప్పుడో వస్తాడు. రెండు పూటలుంటాడు. మూడోపూట ఎక్కడికో లేచిపోతాడు. ఆ పోవడం పోవడం ఏ ఇరవై రోజులకో నెలరోజులకో మళ్లీ వస్తాడు. ఉన్న రెండుపూటలయినా ఇంట్లోవాళ్లందరితో సరదాగా వుండడు. ఏవో పుస్తకాలు ముందర వేసుకు కూర్చుంటాడు. లేదా రాత్రింబవళ్ళు ఏవో రాస్తూ కూర్చుంటాడు. దమ్మిడీ సంపాదన లేదు. క్షణం తీరిక లేదు. వాడిమీద గుమాస్తా రామయ్యగారు పెట్టుకున్న ఆశలు నిరాశలే అయినవి. ఒక్కొక్కపూట ఇంట్లో కట్టెలుండవు. కట్టెలు తెస్తే బియ్యం ఉండవు. ఈ రెండూవుంటే మరొకటి ఉండదు. అరుగురు ఆడపిల్లలూ పెద్దవాళ్ళు ఇద్దరూ కాక అయిదుగురు మగపిల్లలూ భార్యాభర్తలూ కలిసి మొత్తం పదమూడు పొట్టలు నిండాలి. రెక్కలు ముక్కలయ్యేట్లు రాత్రి పదిగంటలదాకా తాబూకా ఆఫీసులో శ్రమించినా, కాగితాలు రాత్రి పూట ఇంటికి తీసుకువచ్చి రాసినా, జన్మకు శివరాత్రిలాగ తాను అడగకుండానే రైతులు పదీ పరకా యిచ్చినా రోజులు గడవడం కటకటగావున్న రోజులలో చిన్నకొడుకు శర్మ నెలకు వందా, నూటయాభై సర్దడం సంతోషంగానే వున్నది గుమాస్తా రామయ్యగారికి మరి. పెద్దకొడుకు తనకు సహాయపడడని రామయ్యగారు అనుకోకపోయినా రెండోకొడుకుమీద మాత్రం మొదటినుంచీ చాలా ఆశలు పెట్టుకొన్నాడు. పెద్దకొడుకు తెలివితక్కువ వాడని అనుకోలేదు గాని రెండవ కొడుకుకు ప్రతి తరగతిలోనూ ఫస్టుమార్కులు రావడం రామయ్యగారికి సంతోషంగానే ఉన్నది. పెద్దకొడుకు రాజకీయాల పేరుతో దేశద్రిమ్మరిగా తిరగడం, చదువు మానివెయ్యడం, ఉద్యోగ ప్రయత్నమే చేయక పోవడం మొదలయిన కారణాలవల్ల అసలు వాడికి పెళ్ళికాదేమోనన్న భయం రామయ్యకూ ముఖ్యంగా ఆయనభార్య సుబ్బమ్మగారికీ ఎక్కువయింది. ఇటు చిన్నకొడుకు శర్మకు మాత్రం సంబంధంమీద సంబంధం వస్తున్నది. పెద్ద పెద్ద కట్నాలు ఇస్తామంటున్నారు. రామయ్యగారిని శర్మ ఎట్లాగో బియ్యే పూర్తిఅయ్యేవరకూ ఆపి ఆ తరువాత ఉద్యోగంలో చేరి మరి పెళ్ళికి ఒప్పుకున్నాడు. అందువల్ల పెద్ద కొడుకు శాస్త్రికి వచ్చిన మొదటి సంబంధంవారికి సరేనని మాటయిచ్చి పదిరోజులలో పెళ్ళిచేశాడు. ఆ పెళ్లయిన సంవత్సరానికి శర్మ పెళ్ళి చేశాడు.

* * *

ఇష్టంగానో అయిష్టంగానో తెలిసో తెలియకో శాస్త్రి పెళ్లికి ఒప్పుకున్నాడు. కాని, తనకు పెళ్ళి చెయ్యడమనేది తన తండ్రికి ఎంతమాత్రం యిష్టంలేదని పెండ్లిలోనే తోచిందతనికి. తన అభిప్రాయం వాళ్లు అడగలేదు. ఇంకా నయం. అడిగితే మాత్రం పెళ్ళి వద్దు అని తను చెప్పివుండేవాడా? యేమో! ఇప్పుడు ఎన్ని అయినా అనుకోవచ్చు. అనుకొనేవన్నీ ఇతరులకు చెప్పవచ్చు. చెప్పినవన్నీ ఇతరులు వినాలని ఎక్కడున్నదీ? పెళ్లి అయిన తరువాతనే శాస్త్రి ఇంటిముఖం చూడడం పూర్తిగా మానివేశాడు. దీనికి కారణం పెద్దకోడలు అదృష్టహీనని సుబ్బమ్మగారికి గట్టిగా తెలుసు. గట్టిగా తెలిసినవిషయాన్నే వాడవాడలా అమ్మలక్కలందరికీ చెప్పింది. ఇదివరకు తను ఒక్కడే తన తండ్రిదృష్టిలో అప్రయోజకుడని శాస్త్రి అనుకొన్నాడు. ఇప్పుడు తాను మంగళసూత్రంకట్టిన పార్వతికూడా వాళ్ళ దృష్టిలో అదృష్టహీనురాలని తెలిసివచ్చింది వాడికి. ఇంతకూ పెద్దకోడలు అదృష్టహీనురాలనడానికి సుబ్బమ్మగారి నిదర్శనములేమిటి?

పెండ్లి అయిన అయిదోరోజుననే శాస్త్రికి టైఫాయిడ్ వచ్చింది. అయితే సంతోషించతగ్గ విషయం ఏమిటంటే ఆ జబ్బువల్ల శాస్త్రి గుమాస్తా రామయ్యను గాని, ఆయన భార్య సుబ్బమ్మను గాని బాధ పెట్టలేదు. గుంటూరు ఏదో సభకు వెళ్లి జబ్బుపడ్డాడు. వాడి స్నేహితులే మందు మాకుల విషయం చూచారు. కాకపోతే ఎందుకయినా మంచిదని గుమాస్తా రామయ్య గారికి జాబు వ్రాశారు. రామయ్య సతీసమేతంగా కొడుకును చూడడానికి వెళ్ళాడు. వాళ్ళు వెళ్ళేటప్పటికి శాస్త్రి వళ్లు తెలియకుండా పడి ఉన్నాడు.

"ఇంటికి తీసుకువెళ్తాను నాయనా" అన్నాడు రామయ్యగారు శాస్త్రి స్నేహితుడు శేషుతో. వీల్లేదంటే వీల్లేదన్నాడు శేషు. శాస్త్రికి తన కుటుంబంతో గల సంబంధ బాంధవ్యాలు మొదటినుంచీ శేషుకు తెలుసు. కనుక శాస్త్రిని వాళ్లతో పంపించడం కంటె గుంటూరు జనరల్ ఆస్పత్రిలో వుంచి చేత

నయిన సహాయం చెయ్యటమే మంచిదని శేషు అభిప్రాయం. చివరకి ఆ అభిప్రాయమే నెగ్గింది. పదిహేనేండ్లుగా తలనొప్పి అంటే ఏమిటో తెలియని శాస్త్రికి ఇంత పెద్దజబ్బు రావడం పెద్ద కోడలు అదృష్టం కాక మరేమిటని సుబ్బమ్మగారి నమ్మకం. అయితే ఈ పదిహేనేండ్లలోనూ చెయ్యని అనేక పనులు శాస్త్రి చేస్తున్నాడని ఆమెకు తెలియదు.

అదివరకల్లా నెలకోసారయినా ఇంటికి వచ్చే శాస్త్రి ఇప్పుడసలు ఇంటి ఛాయలకే రాకపోవడం పెద్దకోడలు అదృష్టహీనతకు పెద్ద నిదర్శనమంటుంది సుబ్బమ్మగారు.

పెద్దకోడలు అదృష్టంలేనిదయితే అయిందని సరిపెట్టుకు పోదామనుకుంటే ఆమ పుట్టింటివారు "పిసినారివాళ్ళు"—'అనాగరికులు' కావడం ఆమెకు చాలా యిబ్బందిగా వున్నది. ఈ సంబంధం చేసుకోవడం వల్ల నలుగురిలోనూ తాను తలయెత్తుకు తిరగలేని పరిస్థితియేర్పడ్డదని గుమాస్తా రామయ్యగారి బాధ.

ఇక చిన్నకోడలు పుట్టింటివారి సంప్రదాయాలూ పద్ధతులూ అబ్బో... వాటిని తలచుకొంటేనే రామయ్య దంపతులకు విపరీతమైన ఆనందోత్సాహాలు కలుగుతున్నవి.

* * *

రామయ్య మూడవకొడుకు ఉపనయనం. వియ్యాలవారిద్దరికీ శుభలేఖలు పంపించాడు రామయ్యగారు. పెద్దకోడల్ని తీసుకు రమ్మని పెద్దకూతురు సరస్వతినీ, నాలుగో కొడుకు గోపాలాన్నీ పంపించాడు రామయ్యగారు.

"మా వదినను తీసుకువెళ్ళడానికి వచ్చామండీ" అన్నది సరస్వతి సంగతంతా చెప్పి పార్వతితల్లి రామాయమ్మగారితో. "ఏమండీ ...సాయంకాలం బండికి మావదినెను తీసుకు వెళతాం" అన్నాడు గోపాలం రాఘవయ్యగారితో.

"ఉపనయనం ఎప్పుడు" అన్నది రామాయమ్మ.

"వచ్చేశుక్రవారం" అన్నది సరస్వతి.

"మరి మేము రావద్దూ. అందరమూ కలిసి వస్తాం" అన్నాడు రాఘవయ్య.

"అట్లాకాదు. మా వదినను మేము ఇవాళ్ళ తీసుకువెళతాము" అన్నది సరస్వతి.

"ఎట్లా తీసుకువెళతావమ్మా తల్లీ. మీ వదినె బయటచేరింది. ఇవాళ్టికి రెండూ. స్నానం చేయించి నేను తీసుకువస్తాను. సరేనా." అన్నది రామాయమ్మగారు.

* * *

పెద్దకొడుకు రామాపురంలో పంతులు ఉద్యోగానికి కుదిరాడు. భార్యను తీసుకు వెళ్ళి కాపురంకూడా పెట్టాడు. తను బ్రతికే వున్నాడు. తనను సంప్రదించలేదు. భార్యను తీసుకువచ్చి వేరే కాపురం పెడతానని చెప్పనయినా చెప్పలేదు. ఆఖరికి ఆ పార్వతి తన యింట్లో పట్టుమని నాలుగురోజులయినా ఉండలేదు. పెద్దకొడుకు తనకు అక్కరకు రాకపోతే రాకపోయినాడు. తనకు సంపాదించి పెట్టకపోతే పెట్టకపోయినాడు. ఆ పార్వతి అయినా నాలుగురోజులపాటు తన ఇంట్లో వుండి కాస్త ఆ యిల్లాలి చేతిపనికి అడ్డురా కూడదా? లోకంలో ఇలాగే జరుగుతున్నదా? పిల్లలను కని, పెంచి పెద్దవాళ్ళను చేసేది, ఇందుకేనా? పెద్దకొడుకు శాస్త్రికి తాను చేసిన అన్యాయమేమిటి? వాడికి తను ఏమి తక్కువచేశాడు? తనతో ఇంత శత్రుత్వం దేనికి? ఇంటికి రానేరాడే. వచ్చినా తనతో మాట్లాడనే మాట్లాడడే? మంచి చెడులు తెలియనివాడయితే ఏమోలే అనుకోవచ్చు. బంధువులలోగాని, స్నేహితులలోగాని ఎవడినోటివెంటవిన్నా శాస్త్రి తెలివి తక్కువవాడని వినిపించదే. ఏమిటిదంతానని రామయ్యగారి హృదయం మూలుగుతూంది.

* * *

చిన్నకోడలుకూడా కాపరానికి వచ్చింది. అయితే ముద్దు ముచ్చటలన్నీ జరిగినవి. తన చేతిసొమ్ము నాలుగువందలదాకా వదిలింది. వదివడబ్బు పోతేయేం? ముద్దు ముచ్చటలూ, సరదాలూ లేకపోయినతరువాత డబ్బు దేనికి? భార్యాభర్తలిద్దరూ చాలా సంతోషించారు. ఈ సంతోషంలో భాగం పంచుకొనడానికి శాస్త్రి రాలేదు. పార్వతి రాలేదు. ఈ సంఘటనలో, యీ సరదాలో ముఖ్యుడయిన రెండవకొడుకు సరదాగా తిరగలేదు. లోకంకోసం అన్నట్లు వ్యవహరించాడు......

వేళావిశేషం... ...చిన్నకోడలు కాపురానికి వచ్చిన రెండునెలలకే గుమాస్తా రామయ్యగారు ఏకదమ్మున ముగ్గురు ఆడపిల్లలకు పెళ్ళిచేశాడు. పెళ్ళికి ఎనిమిదివేల రూపాయలు అప్పు అయితే మాత్రమేం? మూడెకరాల పొలం అమ్మవలసి వస్తే మాత్రం మునుకుపోయినదేమిటి?

కాకపోతే ఒక్కటే ఒక్కబాధ. పెద్దకొడుకు శాస్త్రి పెళ్ళిళ్ళకు రానివాడు రాకుండానూ ఉండడు. వచ్చినవాడు సరదాగా వుండనూ ఉండడు. అంతమాత్రాన ముక్కుముడుచుకు కూర్చున్నాడని కాదు. పెళ్ళివారికి వడ్డించడం దగ్గరనుంచి చిన్నా పెద్దా పనులకు అడ్డం తగలలేదనీ కాదు. ఇవన్నీ చేశాడు. తనతో మాత్రం మాట్లాడలేదు. సుబ్బమ్మగారితో ముక్తసరిగా మాట్లాడాడు. వాడికంటేకూడా ఆ పార్వతి. ఇటు ఆడపిల్లలతోగాని, అటు మగవాళ్లతోగాని, ఇటు ఇంట్లో వాళ్ళతోగాని, అటు వియ్యాలవారితోగాని సరదాగా వ్యవహరించలేదు. ఇక చిన్నకోడలో...

అసలు చిన్నకోడలు చెయ్యని పని ఏమి ఉన్నది కనుక ఇది చేసిందని చెప్పడానికి. మనుసులో మనుసుగా నడుచుకొన్నది చిన్నకోడలు. డబ్బు పెత్తనందగ్గిరనుంచి ప్రతి పని తిప్పుకొచ్చింది చిన్నకోడలు.

* * *

ఈ పెళ్ళిళ్లు జరిగినప్పటినుంచీ యింట్లో చిన్నకోడలు స్థానం స్థిరపడిపోయింది. కాఫీపొడి ఎంత వాడాలనే చిన్నవిషయం దగ్గిరనుంచి పిల్లల చదువు సంధ్యలవంటి పెద్ద విషయాలవరకూ అన్ని విషయాలలోనూ గుమాస్తా రామయ్యగారికి చిన్నకోడలు సలహాయే కావాలి. చిన్నకొడుకు సంగతి కూడా ఆయనకు అంతగా పట్టదు. చిన్నకొడుకు సలహాలయినా తోసివేస్తాడుగాని చిన్నకోడలు సలహామాత్రం తోసివెయ్యడు. తోసివెయ్యలేడు. రామయ్యకు కాఫీ కావాలంటే చిన్నకోడలే తయారు చెయ్యాలి. రామయ్యకు కాలునొప్పి పెడితే చిన్నకోడలే మందు వెయ్యాలి.

తమాషా. సుబ్బమ్మకు కూడా యిదంతా మొదట్లో మొదట్లో చాలా సంతోషంగానే వున్నా దీనికి కారణమేమిటని ఆమె తనకు తెలియకుండానే ఆలోచించడం మొదలుపెట్టింది. ముప్ఫయ్యేండ్లు కష్టసుఖాలలో భాగం పంచుకొని సంసారజీవితం సాగించిన తనకంటే చిన్నకోడలే రామయ్య దృష్టిలో ఇంత ప్రధానమైనవ్యక్తిగా ఎందుకు తయారయిందని పాపం సుబ్బమ్మగారు అహర్నిశలు ఆలోచించడం మొదలుపెట్టింది.

ఒకరోజున! తాను పొరుగింటికివెళ్ళి వచ్చేటప్పటికి వాకిట్లో రామయ్య కూర్చుని వున్నాడు. ముందు గదిలో చిన్నకోడలు పడుకొనివున్నది.

మరొకరోజున :

(48 వ పేజీ చూడండి)

కలవరపడు స్త్రీలు!



* కుమారి * బిళ్లలను మరువకండి మీ ఆరోగ్యం రక్షించును చింతఅనవసరం
వెల : (సాదా) రు. 3/-
(స్పెషల్) 5/-
(ఎక్స్‌ట్రా స్పెషల్) 8/-
పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం

Mrs. P. Devee. (P. A) Calcutta 40.
ఈ క్రిందిచోట్ల దొరకును.
INDO MEDICAL SUPPLIES
29. Vaidyanatha Mudali Street, G. T. Madras-1.

## ప్రాణాలొడ్డిన పందెము

'రేపుకారు' ఉండగా చెప్పడంతో అతను మళ్ళీ ఇలా అన్నాడు.

"అయితే మీరెవరు?"

"హాన్స్ వాన్‌స్టక్" అని జవాబు చెప్పాడు.

"వాన్‌స్టక్!" అతడు ఆశ్చర్యపోయాడు. "ఔను, నే నప్పుడే అనుకున్నాను; ప్రాణానికి ప్రాణం అడ్డువేసి నిర్ణీత సమయంలోగా గమ్యస్థానం చేరుకోవడం మరెవ్వరికి సాధ్యమౌతుంది!" ★

## కాలవాహిని

(11 వ పేజీ తరువాయి)

తాను ఇంట్లోవున్నా చిన్నకోడలును పిలిచి రామయ్య డబ్బు ఇచ్చాడు.

మరొకరోజున:

పండక్కి బట్టలు ఏమి కొనుక్కురావాలనితే అడిగితే తనకొక చీర, ఆడపిల్లలకు పరికిణీలూ, చొక్కాలూ, మగపిల్లలకు పాంట్లూ, చొక్కాలూ కావాలని తాను చెప్పింది. రామయ్య ఇవన్నీ తోసివేసి చిన్నకోడలుకొక చీర, తనకొక చీర తెచ్చాడు.

సుబ్బమ్మ హృదయం అగ్నిగోళమయింది......

* * *

"వాళ్లు వేరే వుండమంటున్నారు."

"................"

"ఉద్యోగం లేకుండా ఇక్కడ తిండం వాళ్లకు కష్టంగా వున్నది."

"................"

"నా గొడవేగాని పెదవు కదల్చరేం."

"...ఊఁ...కదిల్చాను."

"ఏమి కదిల్చారూ! నా బొంద"

"పెదవు కదల్చమన్నావుగా."

"కదిల్చి ఏమి తేల్చదలుచుకున్నారు."

"నేను తేల్చేదేమున్నది. [illegible] నువ్వన్నావుగా."

"అంటే...."

"అంటే యేమున్నది. నువ్వే ఏదో ఒకటి తేల్చు. నా సంగతి ఎందుకులే."

"ఏమి టామాటలు?? మీరు కాకపోతే నేనా యేమిటి వేరేకాపరం పెట్టేది?"

"ఇప్పుడు వేరేకాపరం ఎట్లా పెడతామూ?"

"ఎట్లా పెడతామంటే నాకేమి తెలుస్తుంది? ఇక్కడ ఉండటం వాళ్ళకు ఇష్టం లేదు. ఉద్యోగం లేదు. జబ్బు. పైగా ఈ పిల్ల ఒకర్తె. మీకేం? మీరు ఎక్కడెక్కడో తిరుగుతూంటారు. ఇంట్లో నేనేగా వాళ్ళ నేదన్నీ పడాల్సింది."

"నిన్ను వాళ్లు మాటలంటున్నారా?"

"అంటే.. అన్నీ వాళ్లేనా అనటం లేదు. అన్నీ నే పేకలిపిస్తున్నాను."

"నువ్వంటే అందరికీ యిష్టం. నువ్వు అదృష్టవంతురాలివి. నువ్వు ఇంట్లో కాలు పెట్టగానే లక్ష్మి ప్రసన్నమయింది."

"ఇప్పుడదంతా యెందుకూ? మనం వేరే ఇల్లు చూచుకోవాలి."

"చూచుకుందాం. తొందరపడితేఎట్లా?"

* * *

చిన్నకొడుకు వేరేకాపురం పెట్టాడు. మళ్లీ ఉద్యోగం సంపాదించుకున్నాడు. డాక్టరుదగ్గరికి వెళ్లి మందుపుచ్చుకున్నాడు.

గుమాస్తా రామయ్యగారికి ఇప్పుడు మూడవకోడలు అదృష్టవంతురాలుగా కనిపిస్తున్నది. మూడవకోడలు ఇంట్లోవుండి అందరికీ చాకిరీ చేస్తుంది. డబ్బు ఇబ్బంది వచ్చినప్పుడు మాట్లాడదు. ఉపవాసాలుంటుంది. కట్టుకునేందుకు [illegible] చీర కూడా కావాలని అడగదు.

మూడవకోడలు కారణంగా మూడో కొడుకు కూడా అదృష్టవంతుడయినాడు. అదృష్టవంతుడైనాసరే వచ్చే నూట యాభై రూపాయల జీతంలో పాతికో ముప్పయ్యో సొంతఖర్చులకు ఉంచుకొని మిగతా జీతమంతా రామయ్యగారికి ఇస్తున్నాడు.

విచిత్రమేమిటంటే ఎంత డబ్బు వస్తున్నా అప్పుమాత్రం అప్పుగానే ఉండిపోయింది. వడ్డీకూడా జమపడలేదు.

అప్పులవాళ్లు మాత్రం మారుతున్నవి. పెద్దకొడుకు శాస్త్రి ఇల్లు కట్టించాడు. కాస్తో కూస్తో డబ్బుకూడా నిలవ వున్నదని వినికిడి. అదృష్టహీనురాలు, గొడ్రాలు అయిన పెద్దకోడలు ఇంకా బతికేవున్నది. పెళ్ళిళ్ళకుగాని, శుభకార్యాలకు గాని వాళ్లు యిష్టమైతే వస్తారు లేకపోతే లేదు. వచ్చినా ఇతర చుట్టాలమాదిరిగానే వ్యవహరిస్తారు కాని ఈ యింటితో తమకు సన్నిహిత సంబంధం వున్నట్లు కనిపించరు.

అదృష్టవంతురాలయిన చిన్నకోడలుకు కూడా యిరాజాడ్యం పట్టుకున్నది ఇప్పుడు. తాను ఇక ఎంతోకాలం గుమాస్తాగిరిలో వుండడు.

రేపో మాపో విరమించుకొని పింఛను రాళ్ళతో కాలక్షేపం చెయ్యాలి. ఎకరం తరువాత ఎకరంచొప్పున ఆ రెక్కల మాగాణి అమ్మివేసినప్పటి ఉత్సాహం కాని, కార్యక్రమాలుచేసి చిన్నవాళ్ళతోపాటు తామూ పొందగలిగిన ఆనందంకాని ఈనాడు గుమాస్తా రామయ్యదంపతులకు కలగడం లేదు.

అదృష్టవంతులెవరో? అదృష్టహీనులెవరో ఆ దంపతులకు అంతు చిక్కడం లేదు. ఆడపిల్లలు అత్తవారిళ్ళకు వెళ్లారన్న మాటే గాని ఆరునెలలకొకసారో గొప్పవాడెవరో ఒకరు విడవకుండా ఇంట్లో ఉంటూనే ఉంటారు వాళ్ళకూ, వాళ్ళపిల్లలకూ అయుదంతో సహా అవసరాలన్నీ సమకూర్చాలి. మూడవ కొడుకుకూడా నమ్మదిగా వేరే వెళ్లాడు. చివరివాళ్ళు ఇద్దరూ ఇంట్లోనే వుంటున్నారు. వాళ్లు ఇద్దరికీకూడా ఆయన ఉద్యోగాలు ఇప్పించాడు పెళ్ళిళ్ళు చేశాడు. ఇన్ని చేసినా, ఇంకా చేయవలసిన దేదో ఒకటి ఎప్పటికీ వాళ్ళకు కనిపిస్తున్నది. వంట్లో శక్తి తగ్గినా తీరని చేయవలసినపనులనేకం వుంటున్నవి. విశ్రాంతి అవసరమైన రోజులలో విశ్రాంతి అనేది లేకపోగా శ్రమ యెక్కువయింది. ఆ వేదన పడవలసి వస్తున్నది. పుట్టిన సంతానంలో ఒక్కరు కూడా ఉపయోగపడటం లేదని కోపపడవలసి వస్తున్నది అయినా బ్రతుక్క తప్పదు కనుక బ్రతుకుతున్న తమకు అదృష్టవంతులెవరో, అదృష్టహీనులెవరో నిర్ణయించే యోగ్యత లేదని గుమాస్తా రామయ్యగారు సమాధాన పడ్డారు. ఆయన భార్యకు ఈ విషయం తెలిసిరావడానికి ఇంకా ఎంత కాలం పడుతుందో?— ★

## ఆఖరి తప్పు

(27 వ పేజీ తరువాయి)

చెల్లెంపోయేక మరి పెళ్లిచేసుకోకపోవడమే నన్నమాట.

ఇన్: కారణం?

స్త్రీ: ఆ అమ్మాయి నాకు నూరుకూతుర్ని పెళ్ళి చేసుకోండి...నామీద అతనికున్న ప్రేమ పోతుందంటారా?

ఇన్: న్యాయంగా కొంత కాలానికి పోతుంది.

స్త్రీ: ఈ విషయంలో మీకన్నా నాకెక్కువ తెలుసు. నేను చాలామంది మనుష్యుల్ని చూసేను. అందరిమీదా నాకు ద్వేషముండేది... కాని, యీ మనిషి నా మనస్సులో హత్తుకుపోయేడు...

ఇన్: నీకు అతడిమీద మోజేమో..."

స్త్రీ: అది కాదు. ఆ సుఖం, అతని మనస్సు... నాలో పరివర్తన తెచ్చాయి. పాతబతుకు తల్చుకుంటే, భయంతో ఒళ్లు వణికిపోతుంది. తిండిలేక ప్రాణం పోయినా సరే ఇంక వెనక్కి వెళ్లలేను...

ఇన్: ఆ కుర్రాడిమీద నీకు మనసుపోతే, సింహాద్రిమీద నీకెందుకింకా ఇది.

స్త్రీ: మీరనే మోజూ, మమకారం నాకు సింహాద్రిమీద ఉన్నాయి.. ఈ అబ్బాయిలో నాకేదో పవిత్రమైన వస్తువు దొరికింది...సింహాద్రి నా మనిషి ... నాకెంత